కార్తీక పూజలకు శివాలయాలు సిద్ధం


వద్దాదిలో భ్రమరాంబిక సహిత మల్లికార్జున స్వామి శివాలయం


ఎం.కోడూరులో కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయం

బుచ్చెయ్యపేట: కార్తీక మాసం పూజలకు శివాలయాలు సిద్ధమయ్యాయి. వద్దాది మేజర్ పంచాయతీలో భ్రమరాంబిక సహిత మల్లికార్జునస్వామి, రామలింగేశ్వరస్వామి ఆలయాలతోపాటు చిట్టియ్యపాలెం, ఫంగిడి, రాజాం, బంగారుమెట్ట, విజయరామరాజుపేట, గంటికొర్లాం, నిమ్మలోవ, దిబ్బిడి, సీతయ్యపేట, మల్లాం తదితర గ్రామాల్లో ప్రసిద్ధి చెందిన శివాలయాలున్నాయి. కార్తీక మాసం తొలి సోమవారం కావడంతో వేలాది మంది భక్తులు వచ్చేందుకు వీలుగా ప్రత్యేక సౌకర్యాలు కల్పించారు. వీటితోపాటు పెద్దేరు, తాచేరు, బొడ్డేరు తదితర పుణ్య నదుల్లో భక్తులు స్నానాలు ఆచరించేందుకు ఆయా గ్రామాల పంచాయతీ సిబ్బంది తగిన ఏర్పాట్లు చేపట్టారు.

మాడుగుల/మాడుగుల రూరల్: మండలంలో శైవ క్షేత్రాలు ముస్తాబయ్యాయి. మాడుగులలో ఉబ్బలింగేశ్వరాలయం, శ్రీకృష్ణభూపాలేశ్వర, పార్థసారథి, జంపెన గుప్తలింగేశ్వర, జాలంపల్లి భీమలింగేశ్వర, కె.జె.పురంలో కాశీ విశ్వేశ్వర స్వామి, కళ్యాణ వేంకటేశ్వర స్వామి, వీరవల్లి అగ్రహారం కాశీ విశ్వేశ్వర స్వామి, ఎం. కోడూరు కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలకు వీలుగా ఏర్పాట్లు చేశారు. మాడుగుల ఉబ్బలింగేశ్వర ఆలయ ప్రాంగణంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో శివుని విగ్రహం ఏర్పాటు చేసారు. దీంతో కార్తీక మాసంలో ఇక్కడకు పర్యాటకులు వస్తుంటారు. ఇక్కడ నిత్యం ప్రవహించే సెలయేరు పక్కన తోటల్లో వన సమారాధనకు ఎంతో అనుకూలంగా మారింది.


మాడుగులలో వెలసిన పార్థసారథి ఆలయం

శరవేగంగా మెయిన్ రోడ్డు విస్తరణ పనులు


మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి

నర్సీపట్నం: మున్సిపాలిటీలో రూ.10 కోట్లతో చేపట్టిన మెయిన్ రోడ్డు విస్తరణ పనులు శరవేగంగా సాగుతున్నాయని చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి తెలిపారు. పట్టణంలో ఆదివారం ఆమె మాట్లాడుతూ ఈ పనులు పూర్తి చేయించేందుకు ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. నర్సీపట్నం వేంకటేశ్వరస్వామి ఆలయం నుంచి పెద బొడ్డేపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ వరకు రూ.6 కోట్లతో ప్రత్యామ్నాయ రోడ్డు నిర్మిస్తున్నామన్నారు. త్వరలోనే పనులు మొదలు పెడతామన్నారు. ఈ రోడ్డు నిర్మాణంతో ట్రాఫిక్ ఇబ్బందులు తొలుగుతాయన్నారు. మెయిన్ రోడ్డుతో పాటు మున్సిపాలిటీలోని 28 వార్డుల్లో రూ.8.5 కోట్లతో ముమ్మరంగా అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులకు గడపగడపకు మన ప్రభుత్వం నిధులను ఎమ్మెల్యే కేటాయించారన్నారు. కొన్ని పనులు పూర్తి కావస్తుండా, మరి కొన్ని చేపట్టాల్సి ఉందన్నారు. త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. పారిశుధ్యం మెరుగుకు మరింత కృషి చేస్తామన్నారు.

అయ్యప్ప భక్తుల నిత్యాన్నదానానికి విరాళం


దీక్షా శిబిరంలో అయ్యప్పభక్తులకు అన్నదానం

నర్సీపట్నం: మున్సిపాలిటీ పీనారపాలెంలోని అయ్యప్ప స్వాముల దీక్షా శిబిరంలో నిత్యాన్నదానానికి ఆధ్యాత్మిక భావం కలిగిన చింతల కిశోర్ స్వామి రూ.60 వేలు విరాళంగా అందజేశారు. 41 రోజుల పాటు జరిగిన ఈ దీక్షా శిబిరంలో రోజూ 300 మంది స్వాములకు అన్నదానం చేస్తున్నారు. ఈ సందర్భంగా కిశోర్ స్వామికి అయ్యప్ప భక్తులు కృతజ్ఞతలు తెలిపారు.





జగనన్న కాలనీలో గృహ ప్రవేశం


కొబ్బరికాయకొట్టి గృహప్రవేశం చేస్తున్న హరిబాబు

మాకవరపాలెం: జగనన్న కాలనీలతో పేదలకు సొంతింటి కల నెరవేరిందని తూర్పుకాపు సంఘ మండల అధ్యక్షుడు గొంతిన హరిబాబు అన్నారు. తామరం జగనన్న కాలనీలో గ్రామానికి చెందిన గజ్జర్ల గోవింద ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్నాడు. ఈ నేపథ్యంలో ఇక్కడ ఆదివారం హరిబాబు గృహ ప్రవేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను ఏ మాత్రం తప్పకుండా అమలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో తామరం ఉప సర్పంచ్ ప్రసాద్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక


పూర్వ విద్యార్థులు

మాకవరపాలెం: పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక ఉత్సాహంగా సాగింది. స్థానిక ఉన్నత పాఠశాలలో 1987-88లో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం రామన్నపాలెం వద్ద ఆత్మీయ కలయిక ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారంతా 35 ఏళ్ల క్రితం నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుని ఆనందంగా గడిపారు. ఒకరికొకరు యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు సాగిన ఈ కార్యక్రమంలో 50 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.





మర్రివలసలో పోలీసు పికెట్

- కత్తితో దాడి చేసిన నలుగురి అరెస్ట్


మాట్లాడుతున్న డీఎస్పీ సుబ్బరాజు

రావికమతం : మర్రివలస గ్రామానికి చెందిన దళిత యువకుడు వారా కన్నయ్యపై కత్తితో దాడి చేసిన నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేశామని అనకాపల్లి అట్రాసిటీ డీఎస్పీ సుబ్బరాజు ఆదివారం తెలిపారు. ఆయన కథనం మేరకు వివరాలివి. మర్రివలస గ్రామానికి చెందిన వారా కన్నయ్యకు, ఆదే గ్రామానికి చెందిన తమ్మిరెడ్డి వంశీకృష్ణ మధ్య సెల్‌ఫోన్ చోరీ విషయమై తగాదా ఏర్పడింది. దీంతో వంశీకృష్ణ కన్నయ్యపై కక్ష పెంచుకుని ఈ నెల 16న కత్తితో కన్నయ్యపై దాడి చేశాడు. వంశీకృష్ణకు అతని మిత్రులు ఎలిశెట్టి రాముడు, వరాలబాబు, ఊసి మహేష్ సహకరించారు. దీనిపై విచారణ జరిపి దాడికి పాల్పడ్డ వంశీకృష్ణ, ఎలిశెట్టి రాముడు, వరహాలబాబుపై హత్యానేరంతో పాటు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశామని, ఊసి మహేష్‌పై హత్యానేరం కేసు నమోదు చేశామని తెలిపారు. బాధిత కుటుంబానికి రక్షణ కల్పించడంతో పాటు గ్రామంలో ఎటువంటి అలజడులు చోటు చేసుకోకుండా పోలీసు పికెట్ కూడా ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. కొత్తకోట సీఐ సయ్యద్ ఇలియాస్ మహమ్మద్, ఎస్ఐ లక్ష్మణరావు ఉన్నారు.

'దళిత కుటుంబానికి రక్షణ కల్పించాలి'

నర్సీపట్నం: రావికమతం మండలం మర్రివలసలో హత్యా యత్నానికి గురైన దళిత యువకుడు కన్నయ్య కుటుంబానికి రక్షణ కల్పించాలని అంబేద్కర్ ఇండియా మిషన్(ఏఐఎం) జిల్లా కో-కన్వీనర్ సాల్మన్‌రాజు డిమాండ్ చేశారు. బాధితుడికి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు.


నేత్ర శస్త్రచికిత్సలకు 34 మంది ఎంపిక

కె.కోటపాడు: స్థానిక శివాలయం కల్యాణ మండపం వద్ద ఆదివారం నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ ఫౌండేషన్ ఆప్తాలమిస్ట్ హరిచందన 61 మందికి కంటి పరీక్షలు చేశారు. వీరిలో 34 మందికి ఉచితంగా శస్త్రచికిత్సలు చేయనున్నట్లు క్యాంప్ కోఆర్డినేటర్ అశ్వనీకుమార్, కె.ప్రసాద్ తెలిపారు.











జన్మదిన శుభాకాంక్షలు
స్నేహశీలి, నిరాడంబరులు, విలక్షణ నాయకులు
మా గౌ॥ శాసనసభ్యులు శ్రీ పెట్ల ఉమాశంకర్ గణేష్ గారికి
హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు
YSRCP నాయకులు, మాకవరపాలెం మండలం
గౌ॥ శ్రీ పెట్ల ఉమాశంకర్ గణేష్ గారు
శాసనసభ్యులు - నర్సీపట్నం
రుత్తల సత్యన్నారాయణ
MPP - మాకవరపాలెం
రుత్తల శ్రీనివాస్
YSRCP మండల పార్టీ అధ్యక్షులు
పెట్ల భద్రాచలం
DCCB - మాజీ డైరెక్టర్
పాశపు నాగేశ్వరరావు (నాయుడు)
PACS- అధ్యక్షులు - తామరం
PACS- డైరెక్టర్
PACS- డైరెక్టర్
కార్యదర్శి
గొర్లి బాల వరలక్ష్మి
రాష్ట్ర ఉమెన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్
బొడ్డేటి వెంకటరమణ
YSRCP నాయకులు
G. కోడూరు
కన్నూరు నాయుడు (బంకు నాయుడు)
YSRCP జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి
పిల్లా శ్రీను
YSRCP మండల యూత్ అధ్యక్షులు
తుళ్ళు రాజారావు
వైస్ MPP - II
మూకల బాలకృష్ణ
AMC మాజీ ఉపాధ్యక్షులు
లాలం కాశీ విశ్వనాథ్
సర్పంచ్ - బయ్యవరం
గొంతిన హరిబాబు
తూర్పుకాపు సంఘం మండల అధ్యక్షులు
బొడ్డు గోవిందరావు
YSRCP జిల్లా కార్యదర్శి
చిటికెల రమణ
మండల సచివాలయ కన్వీనర్
పోతల వెంకునాయుడు
Ex. సర్పంచ్ - లచ్చన్నపాలెం
బండారు గాంధీ
YSRCP నాయకులు, G.వెంకటాపురం
రుత్తల రాజు
YSRCP నాయకులు, తూటిపాల
భీమిరెడ్డి గోవిందరావు
YSRCP అధికార ప్రతినిధి
అల్లు అప్పలనాయుడు
Ex. సర్పంచ్ - జంగాలపల్లి
మిడతాన తాతాజీ
YSRCP మల్లవరం
పోలిరెడ్డి అచ్చియ్యమ్మ
సర్పంచ్, K.అగ్రహారం
రుత్తల జ్యోతి
సర్పంచ్ - పైడిపాల
గవిరెడ్డి ప్రసాదరావు
సర్పంచ్, K.తూటిపాల
కాళ్ళ త్రినాథ్
Ex. సర్పంచ్ - వజ్రగడ
మాకిరెడ్డి అయ్యప్ప
సర్పంచ్ - రామన్నపాలెం
సుకల శ్రీను
YSRCP నాయకులు, బయ్యవరం
చిటికెల శివరామకృష్ణ
YSRCP నాయకులు, పెద్దిపాలెం
రుత్తల రాజుబాబు (నాయుడు)
YSRCP నాయకులు, బుచ్చన్నపాలెం
బంగారు అప్పలనాయుడు
YSRCP నాయకులు, G.గంగవరం
యర్రా లోవ
YSRCP నాయకులు, పాపయ్యపాలెం
పైల సత్తిబాబు
YSRCP నాయకులు, పాపయ్యపాలెం
లక్కరాజు మోహనరావు
YSRCP నాయకులు, తాడపాల
దుంగల సత్యన్నారాయణ
YSRCP నాయకులు, Z.గంగవరం
బండారు గంగరాజు
YSRCP నాయకులు, G.వెంకటాపురం
పీలా సూరిబాబు
YSRCP నాయకులు, నారాయణరాజుపేట
బుడ్డా రమణ
సర్పంచ్ - మామిడిపాలెం
లాలం వరహాలుబాబు
YSRCP బూత్ కన్వీనర్, పైడిపాల
మండల అధికారులు మాకవరపాలెం
సీతామహాలక్ష్మి, MPDO (FAC) మరియు సిబ్బంది, మండలపరిషత్ కార్యాలయం - మాకవరపాలెం
M.V.V. ప్రసాద్, తహశీల్దార్ మరియు రెవెన్యూ సిబ్బంది, తహశీల్దార్ కార్యాలయం - మాకవరపాలెం
వరలక్ష్మి, APO మరియు సిబ్బంది, NREGS - మాకవరపాలెం
డా॥ శ్రీవిద్య, మెడికల్ ఆఫీసర్, డా॥ సీతామహాలక్ష్మి, మెడికల్ ఆఫీసర్, మరియు సిబ్బంది, PHC - మాకవరపాలెం
డా॥ చరిష్మ, మెడికల్ ఆఫీసర్, డా॥ వి.సాయిచరణ్, మెడికల్ ఆఫీసర్, మరియు సిబ్బంది, PHC - బూరుగుపాలెం
అధికారులు మరియు సిబ్బంది వ్యవసాయ కార్యాలయం మాకవరపాలెం
అధికారులు మరియు సిబ్బంది Y.S.R. కాంతిపథం మాకవరపాలెం
APEPDCL మాకవరపాలెం
డా॥ అశోక్, మాకవరపాలెం డా॥ అనిల్ రాచపల్లి, పశుసంవర్ధకశాఖ మాకవరపాలెం మండలం



విద్యా వ్యవస్థలో సరికొత్త విప్లవాత్మకమైన మార్పు వచ్చింది. మనబడి నాడు - నేడు పథకం ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చేసింది. శిథిల భవనాలతో కునారిల్లుతున్న వీటికి కార్పొరేట్ హంగు అద్దుకుంది. పాలరాతిని తలపించేలా మరుగుదొడ్లు, అధునాతనమైన సౌకర్యాలు, గాలి వెలుతురు వచ్చేలా ఆహ్లాద వాతావరణంలో బోధన లభిస్తోంది.

- నర్సీపట్నం



నాడు-నేడులో ఆధునికీకరించిన నర్సీపట్నం జెడ్పీ మెయిన్ స్కూల్

పాఠశాల.. సరికొత్త కళ



చెట్టుపల్లి ఎంపీయూపీ స్కూల్



డిజిటల్ బోర్డుపై బోధన చేస్తున్న ఉపాధ్యాయిని

- నాడు - నేడుతో ప్రభుత్వ పాఠశాలలకు కొత్త రూపు
- అధునాతన హంగులతో ముస్తాబు
- ఆహ్లాదకర వాతావరణంలో బోధన



నాడు : చెట్టుపల్లి ప్రభుత్వ పాఠశాల



జెడ్పీ హైస్కూల్ (తురకబడి)లో మరుగుదొడ్లు



నా పేరు ఎం. లోకేష్.. నేను నర్సీపట్నం మెయిన్ జెడ్పీ హైస్కూలులో తొమ్మిదో తరగతి చదువుతున్నా. గతంలో మా స్కూలులో కనీసం కూర్చునేందుకు బెంచీలు, క్లాస్ రూమ్‌లో ఫ్యాన్లు లేక అసౌకర్యంగా ఉండేది. వర్షమొస్తే గదులు కారిపోయేవి. మూత్రం వస్తే ఆరుబయటకు పరుగులు తీయాల్సి వచ్చేది. ఇప్పుడు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పించింది. ఆహ్లాదకరమైన వాతావరణంలో బోధిస్తున్నారు. రోజంతా పాఠశాలలోనే గడపాలనిపిస్తోంది.

నర్సీపట్నం మండలం	మొత్తం పాఠశాలలు	విద్యార్థుల సంఖ్య	నాడు-నేడులో ఆధునికీకరించిన పాఠశాలలు: 52
	53	6,951	నాడు-నేడు పనులకు ఖర్చు చేసిన నిధులు: రూ.8.88 కోట్లు

నాడు-నేడులో చేపట్టిన పనులు

ప్రహరీల నిర్మాణం, మంచినీటి సదుపాయం, మరుగుదొడ్లు, విద్యుత్ సదుపాయం, విద్యార్థులు కూర్చునేందుకు బల్లలు, ఆకర్షణీయమైన బొమ్మలు, పెయింట్స్, తరగతి గదుల్లో స్మార్ట్ టీవీల ఏర్పాటు.



నేడు : చెట్టుపల్లి ప్రభుత్వ పాఠశాల

మా పాఠశాలలలో కల్పించినవి..

- సాంకేతిక యుగంలో ప్రభుత్వ పాఠశాలల పిల్లలు ముందుండాలన్న ఉద్దేశ్యంతో బైజూస్ లాంటి సంస్థతో ఒప్పందం కుదుర్చుకుని ట్యాబ్‌లు అందజేశారు.
- విద్యార్థులకు జగనన్న విద్యాకానుక ద్వారా బ్యాగు, బూట్లు, సాక్సులు, నోటు పుస్తకాలు, ఇంగ్లిష్ డిక్షనరీ, వర్కుబుక్స్, యూనిఫాం, బెల్ట్ ఇస్తున్నారు.
- మధ్యాహ్నం జగనన్న గోరుముద్ద పేరుతో పౌష్టికాహారాన్ని అందిస్తున్నారు. రోజుకో మెనూ అమలు చేస్తున్నారు. వారానికి ఐదు కోడిగుడ్లు, చెక్కీలు, రాగిజావ అందజేస్తున్నారు.
- విద్యార్థులకు అత్యాధునిక మరుగుదొడ్లు అందుబాటులోకి తీసుకొచ్చారు.
- మినరల్ వాటర్ అందిస్తున్నారు.
- డిజిటల్ విద్యకు చేరువ చేశారు. బ్లాక్ బోర్డులకు బదులు ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్లానల్స్(ఐఎఫ్‌పీ) ద్వారా విద్యా బోధన చేస్తున్నారు.



విద్యార్థులు బెంచీలపై కూర్చునేలా డస్కులు

కార్పొరేట్ స్థాయిలో..



ప్రభుత్వం నాడు-నేడు ద్వారా పాఠశాలలను కార్పొరేట్ దీటుగా తీర్చిదిద్దింది. ఫ్యాన్లు, బెంచీలు, డిజిటల్ బోర్డులు అందుబాటులోకి వచ్చాయి. కాలకృత్యాలు తీర్చుకునేందుకు విద్యార్థులకు ఇబ్బందులు తప్పాయి. మరుగుదొడ్ల సౌకర్యం కల్పించింది.

- డి.నూకరాజు, ఉపాధ్యాయుడు

ఘనంగా మహిళా దినోత్సవం

కె.కోటపాడు/మాడుగుల/చీడికాడ/రోలుగుంట, దేవరాపల్లి/గొలుగొండ: గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా కె.కోటపాడు మండలం చౌడువాడ శాఖా గ్రంథాలయంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి గ్రంథపాలకురాలు ఎం.పద్మావతి నివాళులర్పించారు. మాడుగుల గ్రంథాలయంలో గ్రంథపాలకుడు వై.వేంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎడ్ల కళావతి మాట్లాడుతూ దిశ చట్టం మహిళలకు శ్రీరామ రక్షగా నిలుస్తుందన్నారు. ముందుగా ఇందిరాగాంధీ, సరోజినీ నాయుడు, మదర్‌థెరిసా, ఝాన్సీ లక్ష్మీబాయ్‌ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీటీసీలు పొలిమేర విజయలక్ష్మి, కుక్కర మహేశ్వరి, విద్యార్థినులు పాల్గొన్నారు. చీడికాడ గ్రంథాలయంలో విద్యార్థులకు పాటలు, డ్యాన్స్ పోటీలు నిర్వహించినట్లు లైబ్రేరియన్ జోగిశ్వరి తెలిపారు. రోలుగుంట, దేవరాపల్లి గ్రంథాలయాల్లో గ్రంథపాలకులు వరలక్ష్మి, ఓ. శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో వేర్వేరుగా ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఉపాధ్యాయులు ఛాయాదేవి, అప్పలరాజు పాల్గొన్నారు. గొలుగొండలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ, మదర్ థెరిసా చిత్రపటాలకు పూలమాలతో ఉపాధ్యాయులు ప్రశాంతి, మహిళా కానిస్టేబుల్ వరలక్ష్మి నివాళులర్పించారు. గ్రంథాలయాధికారి రాజుబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలను వేసిన గ్రంథపాలకురాలు పద్మావతి



మాడుగులలో మహనీయుల చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న సర్పంచ్ కళావతి



దేవరాపల్లిలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్న లైబ్రేరియన్ శ్రీనివాసరావు